ఆంధ్రజ్యోతి

# కవితా కృష్ణమూర్తికి గౌరవ డాక్టరేట్

ఆంధ్రజ్యోతి, బెంగళూరు: గానకోకిల కవితా కృష్ణమూర్తి సుబ్రమణ్యంకు జైన్ యూనివర్సిటీ గౌరవడాక్టరేట్‌తో సత్కరించింది. జైన్ విశ్వ విద్యాలయం 5వ స్నాతకోత్సవం నగరంలో జరిగింది. వ్యాస యోగ యూనివర్సిటీ కులపతి ఎస్.నాగేంద్రతోపాటు జైన్ విశ్వ విద్యాలయ కులాధిపతి డాక్టర్ సీజీ కృష్ణదాస నాయర్, కులపతి డాక్టర్ ఎస్.సుందర్‌రాజన్, రిజిస్ట్రార్ ఎన్‌పీహెచ్ కృష్ణన్, ఉపకులపతి డా.సందీప్‌శాస్త్రిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ విద్య అనేది ఎన్నో అంశాలపై పరిశోధనలు చేసే విధంగా ఉండాలన్నారు. చదువుతోపాటు సమాజం గురించి తెలుసుకోవాలన్నారు. సంగీత రంగంలో విశిష్టమైన సేవలు అందించిన కవితాకృష్ణమూర్తి సుబ్రమణ్యంకు గౌరవ డాక్టరేట్‌తో అతిథులు సత్కరించారు. 2,374 మందికి పట్టాలు ప్రదానం చేయగా 64మందికి బంగారు పతకాలు, 120 మందికి పీజీ పత్రాలను ప్రదానం చేశారు.



గౌరవ డాక్టరేట్ అందుకుంటున్న కవితాకృష్ణమూర్తి